# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 13-04-2016**

రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో తెలంగాణ రాష్ట్రం తరపున సమర్పించే ఛాదర్‌ను ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు బుధవారం క్యాంపు కార్యాలయం నుంచి సంప్రదాయబద్ధంగా సాగనంపారు. ఛాదర్ తో పాటు ప్రత్యేక నగదు, నజరానా కూడా అధికారుల ద్వారా పంపారు. అంతకు ముందు ముస్లిం మత పెద్దలు ఛాదర్ కు ప్రత్యేక ప్రార్థన చేశారు. గత ఐదు రోజుల నుంచి జరగుతున్న అజ్మీర్ దర్గా ఉత్సవాలు గురువారం ముగుస్తాయి. తెలంగాణ రాష్ట్రం తరుపున ఛాదర్, నజరానాను అందించడానికి మైనారిటీ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, వక్ఫ్ బోర్డు సిఇఒ అసదుల్లా అజ్మీర్ బయల్దేరారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, ఎసిబి డిజి ఎకె ఖాన్, మైనారిటీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ షఫీ వుల్లా తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ పీర్ దర్గాను అభివృద్ధి చేస్తాం: సీఎం

-----------------------------------------------

భక్తులకు వసతితో పాటు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి జహంగీర్ పీర్ దర్గాను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా ఇన్ముల్ నర్వ దగ్గరున్న జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధిపై క్యాంపు కార్యాలయంలో సిఎం సమీక్ష జరిపారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, సీనియర్ అధికారులు ఎ.కె.ఖాన్, ఉమర్ జలీల్, ఫడీవుల్లా, వక్ఫ్ బోర్డు సిఇవో అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమైక్య పాలనలో హిందూ దేవాలయాలతో పాటు ముస్లిం, ఇతర ప్రార్ధనా స్థలాలను కూడా తెలంగాణలో నిర్లక్ష్యం చేశారని సిఎం అన్నారు. ఉద్యమ సమయంలో తాను అనేక సార్లు ఈ దర్గాను సందర్శించానని, కేవలం ముస్లింలే కాకుండా అన్ని మతాలకు చెందిన వారు అక్కడికి వెళ్తారని ముఖ్యమంత్రి అన్నారు. వేల సంఖ్యలో భక్తులు అక్కడికి వెళ్లి, మొక్కులు చెల్లించుకుంటారని, చాలా మందికి అక్కడికి వెళ్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం వుంటుందన్నారు. ఎంతో ప్రాశస్త్యం, ఆదరణ వున్నప్పటికీ ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం అందకపోవడం విచారకరమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, దర్గా సమీపంలోని ప్రభుత్వ భూమిని దర్గాకొచ్చే భక్తులకు వసతి ఏర్పాటు కోసం వినియోగించాలని చెప్పారు. దర్గాకు వెళ్లి పరిస్థితిని పరిశీలించాలని, అక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయాలో సూచించాలని ఎసిబి డిజి ఎకె.ఖాన్, మహబూబ్ నగర్ కలెక్టర్ శ్రీదేవిని ముఖ్యమంత్రి ఆదేశించారు. దర్గా లోపల కూడా భక్తులు సులభంగా మొక్కులు చెల్లించే విధంగా నిర్మాణాలను క్రమబద్దీకరించాలని చెప్పారు.

**సిపిఆర్ఓ టు సిఎం**